
సూర్య
www.suryaa.com




# ప్రజ్ఞ



suryaapragnamagazine@gmail.com

బుధవారం 24 డిసెంబర్ 2025


పేజీలు 8


















# కరెంట్ అఫైర్స్

పాలిటీ ★ మానవహక్కులు-పరిరక్షణ ★ వీక్లీరౌండప్




ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



జాగ్రఫీ

APPSC,TGPSC
JL/DL/Group 2
General Studies

# ప్రాచీన భారతదేశ చరిత్ర

Concept based Questions

**1. మౌర్యుల కాలంనాటి రహదారులలో నిర్మింపబడని రహదారి ఏది?**
1. పాటలీపుత్రం నుండి తూర్పుకు
2. పాటలీపుత్రం నుండి హిమాలయాలకు
3. పాటలీపుత్రం నుండి మగధ మీదుగా దక్కన్‌కు
4. పాటలీపుత్రం నుండి ముల్తాన్‌కు

**2. అశోకుడు వేసిన స్తంభ శాసనాలలో వాడిన చునార్ ఏది?**
1. ఎర్ర ఇసుకరాయి 2. ఇసుకరాయి
3. తెల్లరాయి 4 గ్రానైట్

**3. ఈ క్రింది ప్రదేశంలో అశోకుడి స్తంభ శాసనం లభించలేదు.**
1. రుమ్మిండై 2. బరాబర్
3. భబ్రు 4. నిగ్లీవా
1. 1,2,3,4 2. 2,3 3. 1,2 4. 3,4

**4. అశోకుడికి చెందిన, దక్షిణ భారతదేశాన జతింగ రామేశ్వరలో చిన్న శిలాశాసనం లభించింది. కాగా 'జతింగ' ఎక్కడుంది?**
1. కేరళ 2. ఆంధ్రప్రదేశ్
3. కర్ణాటక 4. తమిళనాడు

**5. అశోకుడికి చెందిన శిల, గుహ, స్తంభ శాసనాలలో అసలు ఒక్క శాసనం లభించని రాష్ట్రం క్రింది వానిలో ఏది?**
1. కర్ణాటక 2. ఉత్తరప్రదేశ్
3. అరుణాచల్ ప్రదేశ్ 4. మధ్యప్రదేశ్

**6. అశోకుని రాజ్యంలో ఇది భాగం కాదు?**
1. కళింగ 2. తిరుచిరాపల్లి
3. ఉజ్జయిని 4. తక్షశిల

**7. అశోకుడి స్తంభ శాసనాలలో ఏ స్తంభంపై ఎద్దుశిల్పం చెక్కి ఉంది?**
1. చంపారన్ 2. అహ్మదాబాద్
3. ఖేద 4. కాన్పూర్

1. ఎడమ నుండి కుడికి
2. కుడి నుండి ఎడమకు
3. పై నుండి కిందకి, కింద నుండి పైకి
4. ఒక వాక్యం ఎడమ నుండి కుడికి, మళ్ళా అదే వాక్యం ఎడమ నుండి కుడికి

**15. జంట జనపదాల గురించి చెప్పిన బౌద్ధ సాహిత్యం ఏది?**
1. అంగుత్తరుని కాయ 2. షబ్బజ్జకాయ
3. ధిగనికాయ 4. చుల్వవగ్గ

**16. బౌద్ధభిక్షువుల గురించి, సంఘాల నీతినియమాల గురించి వినయ పీఠికం తెలియజేస్తుంది. కాగా బౌద్ధ భిక్షిణిల నియమాల గురించి తెలిపే బౌద్ధ గ్రంథం ఏది?**
1. చుల్వవగ్గ 2. మహావగ్గ
3. చుల్వవంశ 4. మహావంశ

**22. గౌతమబుద్ధుడి జీవన గమనాన్ని ఈ నాలుగు ప్రదేశాల వరుస క్రమంలో బంధించండి?**
1. కపిలవస్తు-వైశాలి-బుద్ధగయ-సారనాథ్
2. కపిలవస్తు-వైశాలి-రాజగృహం-బుద్ధగయ
3. కపిలవస్తు-బుద్ధగయ-వైశాలి-సారనాథ్
4. కపిలవస్తు-రాజగృహం-వైశాలి-సారనాథ్

**23. ఈ క్రింది వానిలో గజపృష్టాకారంలో ఉన్న బౌద్ధ నిర్మాణాలు ఏవి?**
1. విహారాలు 2. ఆరామాలు
3. చైత్యాలు 4. స్థూపాలు

**24. బౌద్ధమత పరిభాషలో వస్స అనగా ఏమిటి?**
1. విహారాలు
2. వర్షాకాలం నాలుగు నెలల సమీక్ష
3. జ్ఞానం పొందటం 4. ఆత్మజ్ఞాన సాధన

**25. 423 భాగాలతో అతిపెద్ద బౌద్ధమత హీనయాన**



పాళీభాష రచన కల బౌద్ధ గ్రంథం ఏది?
1. థేరిగాథ 2. థేరగాథ
3. ధమ్మపాద 4. దేరిపంధీ

**31. పదహారు మహాజన పదాలలో ఏ జనపదం తొలిగా ఎక్కువగా విదేశీ దాడులను ఎదుర్కొన్నది?**
1. కాంభోజ 2. గాంధార
3. కోసల 4. వత్స

**32. హర్యాంక రాజు అజాత శత్రువు వైశాలి లిచ్ఛవులను నేలమట్టం చేయడానికి పదహారు సంవత్సరాలు పట్టింది. ఈ విజయం కూడా భేదోప్రాయం ద్వారానే సాధ్యమయింది. కాగా అజాతశత్రువు లిచ్ఛవులలో భేద భావాలను నాటడానికి పంపిన మంత్రి ఎవరు?**
1. వస్సఖ 2. సువిధ
3. భట్టి 4. విక్రమ

**33. ఏ నదీ జలాల వద్ద అలెగ్జాండర్ సైన్యాలు భారత్‌లో ముందుకు ప్రవేశించడానికి నిరాకరించాయి?**
1. రావి 2. జీలం 3. చీనాబ్ 4. బియాస్

**34. దీపవంశ, మహావంశ అనే సింహళ పాళీ బౌద్ధ గ్రంథాలు ఏ భారతీయ చక్రవర్తి చరిత్ర పునర్నిర్మాణానికి ఉపకరిస్తాయి?**
1. చంద్రగుప్తమౌర్య 2. అశోక
3. బింబిసార 4. బింబిసాన

**35. మౌర్యుల కాలంలో హెలీనా ఎవరు?**
1. క్రైస్తవ మత ప్రచారకురాలు
2. బౌద్ధమతాన్ని తీసుకున్న గ్రీకు సుందరి
3. చంద్రగుప్త విక్రమాదిత్యుడి భార్య
4. మౌర్యచంద్ర గుప్తుడి భార్య

**36. బౌద్ధమతానికి చెందిన స్థూపాలపై జాతకకథలు చెక్కబడి ఉన్నాయి. అయితే ఇవి 500 ఉన్నాయి. వీనిలో భారతీయ బౌద్ధ స్థూపాలలో ఎక్కువగా చెక్కబడిన జాతక కథ ఏది?**
1. సామజాతక కథ 2. పుత్తకట్టహడి జాతక కథ
3. చద్దక జాతకం 4. చైత్య జాతకం

**37. సిద్ధార్థుడి కుమారుడు రాహులుడుకు ఆ పేరు పెట్టింది ఎవరు?**
1. సిద్ధార్థుడు 2. శుద్ధోదనుడు
3. అసితముని 4. ద్రోణుడు

## భారతీయ బౌద్ధస్థూపాలలో ఎక్కువగా చెక్కబడిన జాతక కథ ఏది?

**8. క్రింది వానిలో సరైన జతకానిది ఏది?**
1. మగధ-పాట్నా 2. వత్స-కౌశాంభి
3. చేది-శక్తిమతి 4. కోసల-మహిష్మతి

**9. అ హిచ్ఛత్రం రాజధానిగా కల పదహారు మహా జనపదం ఏది?**
1. మత్స్య 2. శూరసేన
3. కోసల 4. పాంచాల

**10. ఈ క్రింది వానిలో పదహారు మహాజనపదాలలో లేనిది ఏది?**
1. అంగ 2. వంగ
3. చేది 4. వత్స

**11. బిహిస్తున్ శాసనం ఎవరి గురించి తెలుపుతుంది?**
1. గ్రీకులు 2. పర్షియన్లు
3. ఇండోగ్రీకులు 4. బ్యాక్రియన్ గ్రీకులు

**12. పర్షియన్ డెరియన్‌పై విజయం సాధించినందుకు అలెగ్జాండర్ తగలబెట్టిన నగరం పేరేది?**
1. బిహిస్తున్ 2. నక్ష
3. పెర్సిపోలీస్ 4. కాబూల్

**13. సిర్వాల్-ప్రకాల్ యుద్ధం ఎవరెవరికి జరిగింది?**
1. చంద్రగుప్త మౌర్య-ధననంధుడు
2. డెరియస్- అలెగ్జాండర్
3. అలెగ్జాండర్-పోరస్‌కు
4. సెల్యూకస్‌కు-చంద్రగుప్త మౌర్యునకు

**14. వర్షియన్‌ల వల్ల భారతదేశంలో ఖరోష్టి లిపి జన్మించింది. కాగా ఖరోష్టి లిపిని ఎలా రాస్తారు?**

**17. బుద్ధుడు మహాపరి నిర్వాణం జరగబోయే ముందు ఏ నగరంలో చుండుడు పెట్టిన భోజనాన్ని ఆరగించాడు?**
1. కుశి 2. వైశాలి
3. కుంద 4. పావ

**18. మగధను ఏలిన బింబిసారుడి వైవాహిక సంబంధాలతో సంబంధం లేని రాజ్యం ఏది?**
1. అంగ 2. కోసల
3. వైశాలి 4. మద్రదేశం

**19. పర్షియన్ల డెరియస్ భారతదేశంలో రాకడకు (522 బిసి) ముందు మార్గం కోసం నియమించిన కమిషన్ అధ్యక్షుడెవరు?**
1. శాండ్రకోట్టాస్ 2. అమిట్రాఖేట్స్
3. నానా 4. స్కైలాక్స్

**20. అలెగ్జాండర్ భారతదండయాత్ర విషయంలో ఇది మరి ముఖ్యంగా ప్రాధాన్యం పొందింది?**
1. గాంధార కళ ఆరంభం
2. భారత రాజకీయ ఐక్యత
3. భయంకర హింసాకాండ
4. దిగంబర జైనుల సంహారం

**21. ఈ క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. అజితకేశ కంబళి-లోకాయిత
2. మక్కలిగోశాల-అజీవక
3. పూర్ణకశ్యప-అరాచకవాది
4. నందవాత్సన-భౌతికవాది

**26. కండకాలుగా పిలువబడే బౌద్ధ సాహిత్య ఏ పీఠికంలో భాగం?**
1. వినయ 2. సుత్త
3. అభిదమ్మ 4. ఇవేవీ కావు

**27. అశోకుడి కాలంలో బౌద్ధమత ప్రచారం కోసం దేశ విదేశాలకు పంపబడిన వారి జతలో ఇది నిజం కాదు?**
1. మహారక్షిత-మహిషమండల్
2. సంఘమిత్ర-శ్రీలంక 3. సౌణ-సువర్ణ భూమి
4. చారుమతి-నేపాల్

**28. పాకిస్తాన్‌లో బయల్పడిన గాంధార సమాధులు ఎవరి కాలం నాటివని భావిస్తున్నారు?**
1. ఆర్యులు 2. సింధువాసులు
3. మౌర్యులవి 4. నందులవి

**29. ఎవరి దండయాత్ర మనకు మొట్టమొదటి చారిత్రక తేదీని ఇస్తుంది?**
1. డెరియస్ 2. ఆర్యులు
3. అలెగ్జాండర్ 4. క్సెరాక్సెస్

**30. పదహారు మహాజనపదాలు ఎక్కువగా ఏ ప్రాంతాలలో కేంద్రీకృతం అయి ఉన్నాయి?**
1. ఈశాన్య భారతాన 2. వాయువ్య భారతాన
3. గంగానదీ ముఖద్వారాన 4. దక్షిణాన

**38. బౌద్ధమత నినాదమయిన బుద్ధ, సంఘ, ధర్మ, శరణ గచ్ఛామి అని మొట్టమొదట ఉచ్ఛరించినది ఎవరు?**
1. యశుడు 2. స్వపాక, స్వప్రియ
3. సునీత 4. అలారకామ

**39. బుద్ధుడి అంత్యదినాల గురించి, అతని మహాపరి నిర్వాణం గురించి ఖచ్చితమైన సమాచారమిచ్చే బౌద్ధ రచన ఏది?**
1. పబ్బజ్జసూత్ర 2. పర్యపరివేషణ సూత్ర
3. నిబ్బాన సూత్ర 4. వెరణజ

**జవాబులు :**
1)4, 2)2, 3)2, 4)3, 5)3, 6)2, 7)1, 8)4, 9)4, 10)2, 11)2, 12)3, 13)3, 14)2, 15)1, 16)1, 17)4, 18)1, 19)4, 20)2, 21)4, 22)2, 23)3, 24)2, 25)3, 26)1, 27)1, 28)1, 29)3, 30)3, 31)2, 32)1, 33)4, 34)2, 35)4, 36)3, 37)2, 38)1, 39)3



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# ఇండియన్‌పాలిటి

## భారత రాష్ట్రపతి -మహాభియోగ తీర్మానం

(గత సంచిక తరువాయి...)

- రాష్ట్రపతి పునఃనిర్వచనానికి (re-election) అర్హుడు. భారత దేశంలో రాష్ట్రపతిఎన్ని సార్లు కావాలంటే అన్నిసార్లు ఎన్నిక కావచ్చు.
- అమెరికాలో, ఒక వ్యక్తి గరిష్టంగా రెండు సార్లు మాత్రమే అధ్యక్షుడిగా ఎన్నిక కావచ్చు.

**రాష్ట్రపతిని అవిశ్వాసం ద్వారా తొలగించడం** (Impeachment of President)

- 61 (1) రాష్ట్రపతిని రాజ్యాంగ ఉల్లంఘన (Violation of the Constitution) కారణంగా మాత్రమే మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించవచ్చు.
- రాజ్యాంగంలో 'Violation of the Constitution' అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించలేదు.

**మహాభియోగ తీర్మానం ప్రక్రియ:**

1. లోక్‌సభ లేదా రాజ్యసభ ఏ సభైనా అభియోగాలు ప్రారంభించవచ్చు.
2. ఆ అభియోగ ప్రతిపాదనపై ఆ సభలోని 1/4 వంతు సభ్యులు సంతకం చేయాలి.
3. రాష్ట్రపతికి 14 రోజుల నోటీసు ఇవ్వాలి.
4. ఆ తర్వాత సభలో మొత్తం సభ్యుల 2/3 మెజారిటీతో తీర్మానం ఆమోదించాలి.
5. తర్వాత అది ఇతర సభకు పంపబడుతుంది.
6. రెండవ సభ ఆ అభియోగాలను విచారిస్తుంది.


- విచారణలో రాష్ట్రపతికి వాదించడానికి, న్యాయ వాదితో ప్రాతినిధ్యం పొందడానికి హక్కు ఉంది.

7. రెండవ సభ కూడా మొత్తం సభ్యుల 2/3 మెజారిటీతో తీర్మానం ఆమోదిస్తే రాష్ట్రపతి వెంటనే పదవి నుండి తొలగించబడతాడు.

- ఏదేనీ ఒక సభలో మహాభియోగ తీర్మానం ఆమోదించబడి రెండవ సభలో తిరస్కరించబడితే ఆ తీర్మానం తిరస్కరించబడినట్టు భావించాలి. ఉభయ సభల సంయుక్త సమావేశానికి అవకాశంలేదు.
- మహాభియోగ తీర్మానమును ప్రక్రియ పాక్షిక న్యాయ ప్రక్రియగా (Quasi Judicisl) పేర్కొనవచ్చు. దీనిని అమెరికా రాజ్యాంగం నుంచీ గ్రహించారు.

**ముఖ్య విషయాలు:**

- 




రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనని నామినేటెడ్ మెంబర్లు (నియమిత సభ్యులు) మహాభియోగ తీర్మానం లో పాల్గొనవచ్చు.

- రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనే రాష్ట్ర శాసనసభ సభ్యులు (MLAs) మహాభియోగ తీర్మానం పాల్గొనలేరు.
- ఇప్పటి వరకు ఏ భారత రాష్ట్రపతినీ మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించలేదు. (1971లో వి.వి.గిరి పై ప్రవేశపెట్టాలని ప్రయత్నించి నప్పటికీ తరువాత ఉపసంహరించు కున్నారు)

**రాష్ట్రపతి పదవి ఖాళీ అయ్యే పరిస్థితులు** (Vacancy in Presidents Office)

**రాష్ట్రపతి పదవి క్రింది పరిస్థితుల్లో ఖాళీ అవుతుంది:**

1. 5 సంవత్సరాల పదవీకాలం ముగిసినప్పుడు.
2. రాజీనామా చేసినప్పుడు.
3. ఇంపీచ్‌మెంట్ ద్వారా తొలగించినప్పుడు.
4. మరణం జరిగినప్పుడు.
5. ఇతర కారణాలు

ఉదా: ఎన్నిక చెల్లదు అని సుప్రీం కోర్టు ప్రకటించి నప్పుడు, లేదా పదవికి అనర్హత ఏర్పడినప్పుడు.

పదవి ఖాళీ అయినప్పుడు ఎన్నికల నియమాలు

1. పదవీకాలం ముగిసే ముందు

- ప్రస్తుత రాష్ట్రపతి పదవీకాలం ముగిసే ముందు, కొత్త రాష్ట్రపతి ఎన్నిక కచ్చితంగా జరగాలి.
- ఏదైనా కారణంగా ఎన్నిక ఆలస్యమైతే – ప్రస్తుత రాష్ట్రపతి తన వారసుడు బాధ్యతలు స్వీకరించే వరకు పదవిలో కొనసాగుతాడు.
- ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా పనిచేయరు.

2. మరణం, రాజీనామా, ఇంపీచ్‌మెంట్ వంటి అకస్మాత్తు ఖాళీలు

- ఖాళీ అయిన తేదీ నుంచి 6 నెలల్లోపే కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరగాలి.
- కొత్త రాష్ట్రపతి పదవిలోకి వచ్చిన తర్వాత, ఆయన పూర్తి 5 సంవత్సరాల పదవీకాలం కొనసాగుతుంది.

**రాష్ట్రపతి గైర్హాజరు / అసమర్థతలో అధికార నిర్వాహణ**

1. రాష్ట్రపతి అకస్మాత్తుగా ఖాళీ అయితే (Resignation, Death, Removal):

- ఉపరాష్ట్రపతి కొత్త రాష్ట్రపతి ఎన్నికయ్యే వరకు Acting President గా పనిచేస్తాడు.

2. రాష్ట్రపతి తాత్కాలికంగా తన విధులు నిర్వర్తించలేని పరిస్థితిలో (illness/absence) ఆయన విధులు నిర్వహిస్తాడు.
4. ఉపరాష్ట్రపతి కూడా అందుబాటులో లేకపోతే, భారత ప్రధాన న్యాయమూర్తి (CJI) లేక ఆయన కూడా లేకపోతే, సుప్రీం కోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

- భారత తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన మొదటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా



**సత్య ఇర్గదిండ్ల**
SATYA SIR APP
9177323403

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత సంచిక తరువాయి...)

**కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం – ప్రయోజనాలు :**

- కెసిసి పథకం రైతులకు అధికారిక ఋణాన్ని అందించడం ద్వారా అధిక వడ్డీ రేట్లను వసూలు చేసే అనధికారిక వడ్డీ వ్యాపారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.
- కెసిసి పథకం గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తేజపరుస్తుంది. మరియు వ్యవసాయక పద్ధతులను ఆధునికీకరించడంలో ఉత్పత్తి, ఉత్పాదకతను మెరుగుపరచడం, రైతుల ఆదాయాన్ని పెంచడం స్థూలంగా వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.
- కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలకు సకాలంలో తగిన ఋణాన్ని అందిస్తుంది.
- రైతులకు అవసరమైన నిధులను వారికి అత్యంత అవసరమైనపుడు అంటే పంటకు సంబంధించిన విత్తనాలు, పంటసాగు, పంటకోత మరియు పంటల మార్కెటింగ్ సమయంలో అవసరమైన విత్త సహాయాన్ని అందిస్తుంది.
- కెసిసి పథకంలో రైతులు తమ ఖాతా నుండి మంజూరైన క్రెడిట్ పరిమితి వరకు తమ అవసరాల నిమిత్తం అనేకమార్లు విత్ డ్రా చేసుకోవచ్చు.

ఈ పథకం ద్వారా ప్రభుత్వం తరచుగా అర్హులైన




రైతులకు వడ్డీ రాయితీని అందజేస్తుంది. ఇది రుణం తీసుకునే ఖర్చును తగ్గిస్తుంది.

- కెసిసి పథకం అనువైన రీపేమెంట్ ఎంపికను అందిస్తుంది.
- కెసిసి పథకం పంటలు, పశువులు, మరియు ఇతర ఆస్తులకు బీమా సౌకర్యాన్ని అందిస్తుంది.
- కెసిసి పథకం డిజిటలైజేషన్ మరియు సాంకేతికతతో అనుసంధానించబడుతుంది.
- కెసిసి పథకంలో పంటలసాగుతో పాటు పశుపోషణ, కోళ్ళ పెంపకం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మరియు ఇతర అనుబంధ కార్యకలాపాలకు తగిన నిధులను ఉపయోగించవచ్చు.

**కెసిసి యొక్క విషయాలు :**

- 2020 జూన్ నాటికి దేశవ్యాప్తంగా ఫిషరీ కెసిసి కోసం సుమారు 25 లక్షల దరఖాస్తులు మంజూరు చేయబడ్డాయి.
- 2021 మార్చి నాటికి 19,500 కోట్లను 9.75 కోట్ల కంటే ఎక్కువమంది లబ్ధిదారులకు నిధులు బదిలీ చేసింది.
- ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా ప్రభుత్వం 2.5 కోట్ల మంది రైతులకు కెసిసి పథకం క్రింద ప్రత్యేక సంతృప్త డ్రైవ్ ద్వారా 2 లక్షల కోట్లు మంజూరు చేసారు.
- సమిష్టి ప్రయత్నాల ఫలితంగా కెసిసి పథకం క్రింద 1.5 కోట్ల కంటే ఎక్కువ మంది రైతుల మైలురాయిని దాటి 1.35 లక్షల కోట్ల నిధులను మంజూరు చేయడం.

**లోపాలు :**

- కెసిసి పథకంలో పరపతి తరచుగా ఆర్థికంగా బాగా ఉన్న వ్యక్తులకే బదిలీ చేయడం.
- ఈ పథకం నిధులు వ్యవసాయేతర వినియోగానికి (రియల్ ఎస్టేట్, వాహనాల కొనుగోలు, విదేశాలలో పిల్లల ఉన్నత విద్య) మళ్ళించడం.
- అధిక ఋణాన్ని పొందేందుకు భూమి పరిమాణం పెంచబడుతుంది.
- మనీ లాండరింగ్ కోసం కెసిసి మార్గాన్ని ఉపయోగించడం.



**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్




❍ అమెరికా కుబేరుడు ఎలాన్ మస్క్ కృత్రిమ మేధ ఆధారిత ఎన్‌సైక్లోపీడియాగా, వికిపీడియాకు పోటీగా ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దాని పేరేంటి?
- గ్రోకీపీడియా

❍ ఇటీవల చైనాలో నిర్వహించిన ఆసియా అండర్-17, అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఆ క్రీడల్లో భారత్ ఎన్ని పతకాలు గెల్చుకుంది? - 5 పతకాలు

❍ నీతి ఆయోగ్ ఇటీవల దేశీయ సేవా రంగానికి సంబంధించి రెండు నివేదికలు విడుదల చేసింది. మొదటి నివేదికలో 2024-25లో దేశీయ స్థూల విలువ (జీవిఎ)లో సేవారంగం వాటా ఎంత ఉందని తెల్పింది? - 55%

❍ 22వ వార్షిక కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ జోన్-111 సమావేశం నవంబరు 9 నుండి 13 వరకు ఎక్కడ నిర్వహిస్తున్నారు? - నాగాలాండ్

❍ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (162.91మీ) చర్చిని ఏ దేశంలో నిర్మిస్తున్నారు?
బార్సిలోనా నగరం(స్పెయిన్), సాగ్రడా ఫావిలియా చర్చ్.

❍ దేశంలో తొలిసారిగా ఎయిర్ అంబులెన్స్ & హెలికాప్టర్ టూరిజం సేవలను ప్రారంభించిన రాష్ట్రం ఏది? మధ్యప్రదేశ్

❍ భారత్ ఇంటర్నేషనల్ రైస్ సమావేశం (బిర్క్ 2025) సమావేశం ఎక్కడ జరిగింది? న్యూఢిల్లీ

❍ డిజిటల్ చెల్లింపులపై పూర్తిగా ఆధారపడుతూ ప్రపంచంలో మొట్టమొదటి నగదు రహిత దేశంగా అధికారికంగా గుర్తింపు పొందిన దేశం ఏది?
స్వీడన్

❍ ఇటీవలి మన్ కి బాత్ కార్యక్రమంలో ఏ రాష్ట్రంలోని గార్బేజ్ కేఫ్‌ను ప్రధాని మోదీ ప్రశంసించారు?
- ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని అంబికాపూర్ నగరపాలక సంస్థ ప్రవేశపెట్టినది. 'వృధా ప్లాస్టిక్‌ను కేజీ తీసుకొచ్చిన వాళ్ళకి ఉచితంగా ఆహారం అందించే కార్యక్రమం'

❍ వాణిజ్య, యుద్ధ విమానాల ఇంజిన్లు తయారుచేసే అంతర్జాతీయ సంస్థ సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ భాగస్వామ్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎక్కడ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభించినది?
- హైదరాబాద్‌లోని ఆదిభట్లలో ఉన్న టాటా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఏరో ఇంజిన్స్‌లో

❍ ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ఢిల్లీ నేషనల్ జులాజికల్ పార్క్‌లోని ఏకైక ఆఫ్రికన్ ఏనుగు (శంకర్) మరణానికి కారణం ఏమిటి?
-ఎన్‌సెఫిలో మయో కార్డిటిస్ వైరస్

❍ యస్‌జె-100 సివిల్ కమ్యుటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఇండియాలో తయారు చేయడానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఏ దేశంతో ఒప్పందం చేసుకుంది? రష్యా

❍ భూమికి చంద్రుడు మాత్రమే శాశ్వత సహజ ఉపగ్రహం. అయితే దీనికి తోడుగా కొన్నేళ్ళ పాటు భూమిని చుట్టేస్తూ తాత్కాలిక చందమామ ఒకటి చేరింది. 20మీ. వెడల్పున్న దీని ఖగోళ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. అయితే దానికి ఏమని పేరు పెట్టారు?
2025 పిఎన్7

❍ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియామకం అయ్యారు?
సంజయ్ గార్గ్

❍ మహారాష్ట్రలోని ఏ వన్యప్రాణుల అభయారణ్యంలో ఇటీవల ఇండియన్ మౌస్ డీర్ కనిపించింది?
తుంగారేశ్వర్ వన్యప్రాణుల అభయారణ్యంలో

❍ మినిట్ మ్యాన్-111 ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ క్షిపణి (ఐసిబిఎమ్)ను ఏ దేశం అభివృద్ధి చేసింది?
యునైటెడ్ స్టేట్స్

❍ టీం ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అయితే 2వ, 3వ స్థానాల్లో నిలిచింది ఎవరు?
2వ స్థానం ఇబ్రహీం జద్రాన్, 3వ స్థానం - శుభమన్ గిల్

❍ స్పెయిన్ నిర్వహించిన ఓషియన్ స్కై 2025 ఎయిర్ కంబాట్ డ్రిల్‌లో భారత్ పాల్గొన్నది. భారత్ స్పెయిన్ దేశాల బంధం బలోపేతానికి కారణమైన ఈ పోటీల్లో మన దేశం సంతరించుకున్న ప్రత్యేకత ఏమిటి?
ఈ పోటీల్లో పాల్గొన్న తొలి నాన్ నాటో దేశంగా నిలిచింది.

❍ నవంబర్ 14 నుండి 21 వరకు నిర్వహించే ప్రపంచ బాక్సింగ్ కప్‌లో 18 దేశాలకు చెందిన సుమారు 140మంది అగ్రశ్రేణి బాక్సర్లు పాల్గొననున్నారు. అయితే వీటిని ఎక్కడ నిర్వహించనున్నారు?
భారత్‌లోని గ్రేటర్ నోయిడాలో

❍ బ్రెహెయిన్‌లో నిర్వహిస్తున్న ఆసియా యువ క్రీడల్లో భారత్ వెయిట్ లిఫ్టర్ కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఆమె పేరేంటి?
ప్రీతి స్మిత భోయ్. ఈమె 44 కేజీల పోటీలో పాల్గొని 92 కేజీలను ఎత్తింది.

❍ నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ కొత్త చీఫ్‌గా ఇటీవల ఎవరు నియమితులైనారు?
జారెడ్ ఐజాక్ మాన్

❍ ఇటీవల ఇండియన్ ఆర్మీ మరియు జమ్ముకాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ప్రారంభించిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ పేరేంటి? ఆపరేషన్ ఛత్రు

❍ 2025 ఎస్టిక్ (ఎమర్జింగ్ సైన్స్ & టెక్నాలజీ ఇన్నోవేషన్ కాన్క్లేవ్) లో భారత ప్రధాని ప్రారంభించిన ప్రధాన కార్యక్రమం పేరేమిటి?
ఆర్‌డిఐ స్కీమ్ ఫండ్ (అధిక ప్రమాణిత, అధిక ప్రభావిత పరిశోధన & ఆవిష్కరణలలో ప్రైవేట్ రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు)

❍ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా (2024-25) ప్రకారం తెలంగాణలోని ఏ జిల్లా దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా నిలిచింది?
రంగారెడ్డి (దీని తలసరి రూ. 11.46 లక్షలు)



❍ 'వన్ సన్, వన్ వరల్డ్, వన్ గ్రిడ్' థీమ్‌తో 8వ ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ సమావేశాన్ని ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
ఢిల్లీలో (అక్టోబరు 27-30 వరకు)

❍ యునెస్కో ప్రకటించే సృజనాత్మక నగరాల జాబితాలో తాజాగా భారత్‌లోని ఏ నగరంను చేర్చారు? ఏ విభాగంలో చేర్చారు? అలాగే తెలంగాణా ఏ నగరం ఈ జాబితాలో ఉంది?
ఈ జాబితాలో భారతీయ 9వ నగరంగా లక్నోను చేర్చారు. 'గ్యాస్ట్రోనమి విభాగం'లో, తెలంగాణ రాజధాని హైదరాబాదు ఈ జాబితాలో ఉంది.

❍ ఇటీవల ఏ దేశంలోని ఐని వాయు స్థావరం నుండి భారత్ వైదొలగింది? తజికిస్థాన్

❍ స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2025 ప్రకారం దేశంలో అత్యంత మురికి నగరాల జాబితాలో నిలిచిన టాప్-5 నగరాలు ఏవి? (భారత్‌లో)
మధురై, లుధియానా, చెన్నై, రాంచి, బెంగుళూరు

❍ 33వ ఏపెక్ (ఏసియా-పసిఫిక్ ఎకనామిక్ కో-ఆపరేషన్) సదస్సు ఎక్కడ జరిగింది? దక్షిణ కొరియాలో

❍ ప్రోకబడ్డీ లీగ్ (పికెఎల్-12) సీజన్ విజేతగా ఎవరిని ఓడించడం ద్వారా దబాంగ్ ఢిల్లీ నిలిచింది?
పుణెరి పల్టాన్

❍ బహ్రెయిన్‌లోని మనామాలో నిర్వహించిన ఆసియా యువ క్రీడల్లో భారత్ 48 (13 బంగారు, 18 వెండి, 17 కాంస్య) పతకాలు గెలిచింది. అయితే మొదటి రెండు స్థానాల్లోని దేశాలు ఏవి?
చైనా, ఉజ్బెకిస్తాన్. భారతస్థానం 6

❍ సరిహద్దు లాటే జలవ్యవస్థలు, అంతర్జాతీయ సదస్సులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి రక్షణ ఒప్పందంలో ఇటీవల ఏ దేశం చేరింది?
బంగ్లాదేశ్ (దక్షిణాసియా నుండి చేరిన తొలి దేశం)

❍ దేశంలో తొలిసారిగా నాలుగేళ్ళ బిఎస్సీ వ్యవసాయ కోర్సును సంయుక్తంగా నిర్వహించేందుకు తెలంగాణ అగ్రివర్సిటీ మరియు ఏదేశ యూనివర్సిటీ మధ్య ఒప్పందం కుదిరింది?
ఆస్ట్రేలియాలోని సిడ్నీ వెస్టర్న్ విశ్వవిద్యాలయం. 40 మంది విద్యార్థులు 3 ఏళ్ళు ఇక్కడ, ఒక సంవత్సరం సిడ్నీలో చదువుతారు.



❍ ఎమిషన్స్ గ్యాప్ రికార్డు 2025 ప్రకారం అన్ని దేశాలు తమ ప్రస్తుత నేషనల్లీ డిటర్మైండ్ కంట్రిబ్యూషన్స్ పూర్తిగా అమలు చేసిన ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ ఉష్ణోగ్రత ఎంత పెరుగుతుంది అని అంచనా?
-2.3 నుండి 2.5 డిగ్రీల సెం.గ్రే.

❍ రైళ్ళల్లో మహిళా ప్రయాణికుల భద్రతను పెంచడానికి ఆపరేషన్ రక్షితను ఏ రాష్ట్రం ప్రారంభించింది?
కేరళ

❍ 2025 సంవత్సరానికి ప్రతిష్టాత్మక మనోహర్ పారికర్ యువశాస్త్రవేత్త అవార్డు ఇటీవల ఎవరిని వరించింది?
సాయి గౌతమ్ గోపాలకృష్ణన్

❍ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జిఎఐఎల్) ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గా ఎవరు నియమితులయ్యారు? దీపక్ గుప్తా

❍ ఇటీవల ఎవరు దక్షిణ కొరియా అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ముగుంగ్వాతో సత్కరించబడ్డారు? డోనాల్డ్ ట్రంప్

❍ ఆన్‌లైన్ భద్రత ప్రోత్సహించడానికి ఏ రాష్ట్ర పోలీసులు సైబర్‌జాగో కార్యక్రమం ప్రారంభించారు?పంజాబ్

❍ ఇటీవల విజయనగర కాలంనాటి 103పంచ్ మార్క్ బంగారు నాణేలు ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
తమిళనాడులో

❍ యుద్ధపోరాట సామర్థ్యాలు, సాంకేతిక అనుసరణ మరియు కార్యచరణ సంసిద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పూర్వీ ప్రచండ్ ప్రహార్ అనే మల్టీ డొమైన్ ఎక్సర్‌సైజ్‌ను భారత త్రివిధ దళాలు సంయుక్తంగా ఎక్కడ ప్రారంభించాయి? అరుణాచల్‌ప్రదేశ్

❍ ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ఏ దేశాన్ని ఓడించడం ద్వారా విజేతగా నిలిచింది? అలాగే అత్యధిక పరుగులు ఎవరు చేసారు?
దక్షిణాఫ్రికా, లారా వోల్వార్డ్



❍ ఆసియా కప్ 2025లో పాల్గొనడానికి వైకల్యం సాధారణ అర్హర్లతో ఎంపికైన తొలి భారత పారా ఆర్చర్ ఎవరు? శీతల్ దేవి

❍ ఇటీవల మరణించిన రాందరాష్ మిశ్ర (101)కు ఏ సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు వచ్చింది?
2025లో(2011లోవ్యాస్ సమ్మాన్,2015లో సాహిత్య అకాడమిఅవార్డు,2021లో సరస్వతీసమ్మాన్ అవార్డులు)

❍ ఖబరోవ్స్క్ అణు జలాంతర్గామి ఏ దేశానికి చెందినది?
రష్యా

❍ ఇటీవల భారతదేశం ఏ దేశంలో సాంస్కృతిక సహకారంపై ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసింది?
సౌదీ అరేబియా (నవంబరు 09, 2025న)

❍ భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలో చెత్త కుప్పలను త్వరగా శుభ్రపరచడానికి డంప్‌సైట్ రెమెడియేషన్ యాక్సలరేటర్ ప్రోగ్రామ్ (డిఆర్‌ఎపి)ను ఏ మంత్రిత్వశాఖ ప్రారంభించింది?
గృహ నిర్మాణ & పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

❍ భారతదేశంలో గిరిజన వర్గాలపై దృష్టి సారించిన పెద్ద ఎత్తున జినోమ్ సీక్వెన్సింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన మొదటి రాష్ట్రం ఏది? గుజరాత్

❍ ఇటీవల వార్తల్లో కనిపించిన మోటర్ న్యూరాన్ వ్యాధి (ఎమ్ఎన్‌డి) ప్రధానంగా మానవశరీరంలోని ఏ భాగాన్ని ప్రభావితం చేస్తుంది? నాడీ వ్యవస్థ

❍ దేశవ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షలు రాస్తున్న దృష్టిలోపం ఉన్న వారికోసం యుపిఎస్‌సి తీసుకొచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్ ఏది? స్క్రీన్ రీడర్ సాఫ్ట్‌వేర్

❍ ప్రభుత్వ రంగ సంస్థ అయిన కోల్ ఇండియా సిఎమ్‌డి పి.ఎమ్. ప్రసాద్ ఇటీవల పదవీవిరమణ చేసారు. ఆ స్థానంలో కొత్తగా నియమితులైనది ఎవరు?
సనోజ్ కుమార్ ఝూ

❍ క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్ 2026లో టాప్ 100లో నిలిచిన భారతీయ విద్యాసంస్థలు 07, అయితే దీనిలో ఐఐటి ఢిల్లీ ఎన్నో స్థానంలో నిలిచింది?
59వ స్థానం (దేశంలో ఈ సంస్థ వరుసగా 5సార్లు టాప్ ర్యాంక్ సాధించింది) హాంకాంగ్ విశ్వ విద్యాలయం మొదటి స్థానంలో ఉంది.

❍ ఇటీవల ఏ దేశానికి భారత్ వెక్టార్ బోర్న్ వ్యాధి నివారణ మందులు, డయాగ్నోస్టిక్ కిట్స్‌ను ఉచితంగా అందించింది? ఆఫ్ఘనిస్తాన్

❍ మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టడానికి ఈశాన్య రాష్ట్రమైన మిజోరాం ప్రారంభించిన ప్రాజెక్ట్ ఏది?
లింగ ఆధారిత హింస (జిబివి) సాల్వ్ ప్రాజెక్ట్

❍ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని మహిళ ఉద్యోగులకు సంవత్సరానికి 12 రోజుల వేతనంతో కూడిన 'రుతు సెలవు'ను ఆమోదించిన తొలి రాష్ట్రం? కర్ణాటక



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సవాలు చేసి మరి 34 ఏళ్ళ భారత సంతతి యువకుడు న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. అతనెవరు?
  జోహ్రాన్ మద్దానీ (ఈ పదవికి ఎన్నికైన తొలి దక్షిణాసియా వాసిగా రికార్డు)
- బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఉన్న గోగబీల్ సరస్సును రామ్‌సర్ సైట్‌గా ప్రకటించారు. దీంతో వీటి సంఖ్య భారత్‌లో 94కి చేరింది. ప్రపంచంలో 3వ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో ఉన్న దేశాలు ఏవి?
  యుకె, మెక్సికో (ఆసియాలో అత్యధిక రామ్‌సర్ సైట్లు కలిగిన దేశం భారత్)
- గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద రాజ్యాల మ్యూజియంను (నిర్మాణాన్ని) పిఎమ్ నరేంద్రమోడీ ప్రారంభించారు. రూ. 367 కోట్లతో వేర్వేరు ఇతివృత్తాలతో దీన్ని చేపడుతున్నారు. దీనికి ఏమని పేరు పెట్టారు?
  మ్యూజియం ఆఫ్ రాయల్ కింగ్డమ్ (దీనిలో సంస్థానాల వైభవం, వారు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఉంటాయి.)
- వ్యవసాయ మరియు ప్రాసెస్ ఫుడ్ ప్రాజెక్టు ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా భారతదేశం ఏ దేశానికి 12 మెట్రిక్ టన్నుల ఫోర్టిసైడ్ రైస్ కెర్నల్‌ను ఎగుమతి చేసింది? కొస్టారికా
- కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో తొలి ఐదు స్థానాల్లో నిలిచిన నగరాలు ఏవి?
  పూణే, ముంబాయి, నాసిక్, అహ్మదాబాద్, భోపాల్
- భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తున్న ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ని 2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ & సెక్యూరిటీ అవార్డుతో సత్కరించినది ఎవరు?
  బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఏఐ వరల్డ్ సొసైటీ సంయుక్తంగా ప్రధానం చేసాయి.
- ఇటీవల (నవంబరు 02, 2025), ఇస్రో చేపట్టిన / ప్రయోగించిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయింది. ఉపగ్రహాల్లో సిఎమ్‌యస్3-03 అత్యంత బరువైన ఉపగ్రహంగా (4,410 కేజీలు) రికార్డు కెక్కింది. అయితే దీన్ని ఏ వాహక నౌక ద్వారా ప్రయోగించారు?
  ఎల్‌విఎమ్3-ఎమ్5 (బహుబలి రాకెట్)
- రానున్న తరాన్ని పొగాకు దూరంగా ఉంచడానికి 2007 జనవరి 01 తర్వాత జన్మించిన వాళ్ళకు ఈ పదార్థాలను అమ్మడాన్ని నిషేదించిన దేశం ఏది?
  మాల్దీవులు
- 23 ఏళ్ళ వయసుకే బిలియనీర్‌గా ఎదిగి మెటా అధిపతి మార్క్ జుకర్ బర్గ్ 2008లో సాధించిన రికార్డును ఇటీవల భారతీయ టెకీ యువకులు బ్రేక్ చేసారు. ఆ యువకులు ఎవరు?
  బ్రెండన్ ఫూడీ, ఆదర్శ్ హిరేమత్, సూర్యమిథా (22 ఏళ్ళకే బిలియనీర్లుగా ఎదిగారు). రిక్రూట్‌మెంట్ స్టార్టప్ మెర్కర్ వ్యవస్థాపకులు.
- ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 రిపోర్ట్‌లో మనదేశంలోని టాప్ 10 మురికి నగరాల పేర్లు విడుదల చేసారు. అయితే ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన నగరం ఏది?
  మధురై (4000 పట్టణాల్లో ఈ సర్వే జరిగింది)
- కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌కి (తెలంగాణ) ప్రథమ బహుమతి లభించింది. ఇది ఎక్కడ ఎప్పుడు జరిగింది?
  ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో అక్టోబరు 29 నుండి నవంబరు 02 వరకు జరిగిన రాష్ట్రీయ కృషి ప్రగతి ఉద్యాన్ ప్రదర్శనలో.
- ఇటీవల కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ విడుదల చేసిన కామిక్ పుస్తకం చోటాబీమ్ ఔర్ బడా బంద్ లక్ష్యం ఏమిటి?
  పిల్లలు & సాధారణ ప్రజలలో జలవిద్యుత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడం.
- ఇటీవల వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన మొదటి దక్షిణాసియా అమెరికన్ మహిళ ఎవరు?
  గజలా హష్మీ (61 సం.లు)
- జయ జయహే తెలంగాణ జనని జయకేతనం గీతం ఫిబ్రవరి 04న తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించబడినది. ఈ గీత రచయిత ఇటీవల మరణించారు. ఆయన పేరేమిటి? ఆయన పొందిన అవార్డులేవి?
  అందెశ్రీ, అసలు పేరు అందె ఎల్లయ్య. 1961లో రెబర్తి గ్రామంలో జన్మించారు. 2024లో ధాశరథి క్రిష్ణమాచార్య సాహిత్య పురస్కారం 2006లో ఉత్తమ గేయ రచయితగా నంది అవార్డు, 2014 ఫిబ్రవరి 01న అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ 'ప్రపంచ కవి' బిరుదుతో సత్కరించింది.
- పిల్లల మానసిక ఆరోగ్యం, అలాగే భద్రత కోసం 15 సం.ల తక్కువ వయస్సు ఉన్నవారు సోషల్ మీడియా










వాడటం పై నిషేధాన్ని ప్రకటించిన దేశం ఏది?
  డెన్మార్క్
- ఇటీవల ఏ రాష్ట్ర మంత్రివర్గం బహుభార్యత్వం నిషేధించే బిల్లుకు ఆమోదం తెల్పింది?
  అస్సాం
- సవరించబడిన భారత్ నెట్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రం ఏది?
  పంజాబ్ (దీని ఉద్దేశ్యం గ్రామ పంచాయితీలు, ఇళ్ళు వ్యవస్థలను ఈ-గవర్నెన్స్, ఈ-హెల్త్ వంటి విభాగాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించబడినది)
- భారత్-శ్రీలంక మధ్య మిత్ర శక్తి సైనిక విన్యాసం నవంబరు 10 నుండి 23 వరకు కొనసాగుతుంది. అయితే దీన్ని ఎక్కడ నిర్వహిస్తున్నారు? దీనిలో భారత్ తరుపున ఎవరు పాల్గొంటున్నారు?
  కర్ణాటక బెలగావిలోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్ వద్ద భారత్ తరుపున రాజ్‌పుత్ రెజిమెంట్ సైనికులు.
- అమెరికా చరిత్రలో అత్యధికకాలం (43రోజులు) కొనసాగిన ఆర్థిక షట్‌డౌన్ ముగిసింది. అయితే ఈ షట్‌డౌన్ కారణం ఏమిటి? (దేశ ప్రజలకు సబ్సిడీపై చవకైన వైద్య సేవలు అందించే విషయంలో అమెరికా పార్లమెంటులో డెమోక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్య కొనసాగిన ప్రతిష్టంభన)
- కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగం కింద తొలిస్థానం దక్కించుకున్న రాష్ట్రం ఏది?
  తెలంగాణ (ఈ కార్యక్రమం కింద తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తి చేసింది. రెండు, 3 స్థానాల్లో ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లు నిలిచాయి)
- ఏ రాష్ట్ర విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఉత్తమమైన ప్రకృతిసిద్ధమైన గాలి శుద్ధీకరంగా సాల్ చెట్టును గుర్తించారు?
  హిమాచల్ ప్రదేశ్. సాల్‌చెట్టును అటవీ సంరక్షకుడుగా పిలుస్తారు.
- ఐక్యరాజ్యసమితి పర్యాటక రంగంకు తొలి మహిళా నాయకులుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
  షేఖా నజర్ అల్ నోవైస్
- ఇక్షాక్ అనేది ఒక హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. 2025 నవంబరు 06న కొచ్చిన్ నౌకా స్థావరంలో దీన్ని ప్రారంభించారు. అయితే దీన్ని నిర్మిచినది ఎవరు?
  కోల్‌కత్తాలోని గార్డెన్ రిచ్‌షిప్ బిల్డర్స్ ఇంజినీర్ లిమిటెడ్
- ఇటీవల ప్రపంచ ఆక్వా కల్చర్ సదస్సు-2025 ఎక్కడ జరిగింది?
  హైదరాబాద్ (తెలంగాణ)
- ఇటీవల ప్రధాని మోదీ భూటాన్ దేశంలో 1020 ఎమ్‌డబ్ల్యు సామర్థ్యంతో చేపట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. దాని పేరేంటి?
  పునత్సంగచ్చు-2 జలవిద్యుత్ ప్రాజెక్టు
- పట్టణ రవాణా మరియు పర్యాటకాన్ని మెరుగు పరచడం లక్ష్యంగా ఇటీవల భారతదేశం మొట్ట మొదటి నదీతీర టెర్మినల్ ఏ రాష్ట్రంలో ప్రారంభించబడింది? అస్సాం
- ప్రతి సం. నవంబరు 10న శాంతి అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానపు రోజుగా నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం థీమ్ ఏమిటి?
  విశ్వాసం-పరివర్తన-రేపటి రోజు
- పారిస్ కేంద్రంగా పనిచేసే యునెస్కో డైరెక్టర్ జనరల్‌గా ఇటీవల ఎవరు ఎన్నికైనారు? ఖ లీ ద్ ఎల్-ఎనాని (ఈజిప్ట్)
- తెలుగుభాషా సాహిత్య, సంస్కృతికి విశిష్ట సేవ చేసిన వ్యక్తికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ విశిష్ట పురస్కారాన్ని ప్రకటించింది. అతనెవరు?
  డాక్టర్ రంగాచార్య
- ప్రసిద్ధ ట్రావెల్ వేదిక బుకింగ్.కామ్ ప్రకారం 2026 సంవత్సరానికి తప్పకుండా సందర్శించాల్సిన టాప్-10 ట్రెండింగ్ డెస్టినేషన్లలో ఒకటిగా నిలిచిన భారతీయ నగరం ఏది? కొచ్చిన్
- హురున్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ప్రపంచంలో ఎక్కువమంది బిలియనీర్లు ఉన్న నగరాలు 2025లో తొలిస్థానంలో ఉన్న నగరం ఏది?
  119మంది బిలియనీర్లతో మొదటి స్థానంలో ఉన్న నగరం న్యూయార్క్ , 2వ స్థానం లండన్-97 మంది 3వ స్థానం ముంబాయి-92 మంది
- 2025 బుకర్ ప్రైజ్ విజేతలుగా డేవిడ్ సలాయ్‌కా భాను ముష్తాక్ నిలిచారు. అయితే వీరి రచనలు ఏవి?
  డేవిడ్ సలాయ్ రచన ఫ్లెష్
  బ్రిటన్ - హంగారి రచయిత
  భాను ముష్తాన్ (కన్నడ రచయిత్రి) - హర్ట్‌ల్యాంప్
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆరు రోజుల పాటు (నవంబరు 8 నుండి 13 వరకు) అంగోలా, బోట్స్‌వానా దేశాల పర్యటనకు వెళ్ళారు. అయితే భారత రాష్ట్రపతి బోట్స్‌వానాలో పర్యటించడం ఇది ఎన్నవసారి? మొదటిసారి. (బోట్స్‌వానా అధ్యక్షుడు-డ్యుమా గిడియాన్ బోకో, అంగోలా అధ్యక్షుడు-జోవో మాన్యుయెల్)
- ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో సామ్రాట్ రాణా (భారత్) ఏ పతకాన్ని గెల్చుకున్నారు?
  స్వర్ణపతకం
- భారతదేశపు మొట్టమొదటి పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ రాకెట్ వాయుపుత్రను ప్రయోగించిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఏది? స్పేస్ కిడ్స్ ఇండియా
- ప్రతి సం.రం నవంబరు 12న పబ్లిక్ సర్వీస్ బ్రాడ్ కాస్టింగ్ రోజుగా నిర్వహిస్తారు. దీనికి కారణం ఏమిటి? న్యూఢిల్లీలోని బ్రాడ్ కాస్టింగ్ కార్యాలయాన్ని 1947 నవంబరు 12న మహాత్మాగాంధీ తొలి, చివరి సందర్శనను పురస్కరించుకొని
- భారతదేశానికి చెందిన ఏ సహకార సంస్థలను అత్యుత్తమ సహకార సంస్థలుగా బెల్జియంలోని బ్రసెల్స్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ సహకార కూటమి వెల్లడించింది?
  అమూల్ & ఇఫ్కో
- ఎ సిక్స్ ఆఫ్ హ్యుమానిటీ - ఇండిపెండెంట్ ఇండియన్ డెవలప్‌మెంట్ ఒడిస్సీ పుస్తక రచయిత ఎవరు?
  దివేష్ కపూర్ & అరవింద్ సుబ్రహ్మణియన్
- కాప్-30 సమావేశం బ్రెజిల్‌లోని బెలెంలో జరిగింది. ఈ సమావేశం ఏ తేదీలలో జరిగింది?
  నవంబరు 10-21
- ఒడిశాకు చెందిన ప్రముఖ సైకత శిల్పి పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ ఎక్కడ నిర్వహించిన ప్రఖ్యాత బలియాత్ర-2025లో భాగంగా రూపొందించిన 50 అడుగుల సైకత నావతో వరల్డ్ రికార్డు ఆఫ్ ఇండియాలో చోటు సంపాదించారు?
  కటక్‌లో నిర్వహించిన
- 2025లో జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌ని గెల్చిన మొదటి బాలికగా మరియు అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది ఎవరు?
  అర్థిగుప్తా
- గిరిజన కేంద్రీకృత జీనోమ్ సీక్వెన్సింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన తొలి రాష్ట్రం ఏది? మహారాష్ట్ర
- పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన 47 దేశాల విదేశాంగ మంత్రులు రెండు రోజుల పాటు కీలక సమావేశాలు నిర్వహించారు. వీటికి భారత్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం. ఈ సమావేశాలు ఏ దేశంలో జరిగాయి? కెనడా
- కేంద్ర జలశక్తి ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు-2024లో తెలంగాణ జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఎన్నో స్థానంలో నిలిచింది?
  మొదటి స్థానం
- అమెరికా (ఒహియో)లో జరిగిన డెటన్ లిటరరీ పీస్ ప్రైజ్ 2025 కార్యక్రమంలో అద్భుతమైన సాహిత్య కృషికి గాను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఎవరు గెల్చుకున్నారు?
  సల్మాన్ రష్దీ



కె. ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# మానవ హక్కులు–పరిరక్షణ

**మానవుల మనుగడకు అవసరమైన కనీస హక్కులే మానవ హక్కులు. ఇవి కుల, మత, ప్రాంత, లింగ భేదాలకు అతీతం. మానవ హెూదాను పరిరక్షించడానికి మానవ హక్కులు అవసరం. పౌర స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడానికి రాజ్యం ప్రయత్నించినప్పుడు అడ్డుపడే రక్షణలే మానవ హక్కులు అని రోనాల్డ్ డార్విన్ అభిప్రాయపడ్డాడు. జాక్ డోన్నీ అభిప్రాయంలో నాగరికతకు నూతన ప్రమాణాలే మానవ హక్కులు. అందరికీ మానవ హక్కులు అనేది ఐరాస 21వ శతాబ్ద నినాదం.**

**మానవ హక్కుల రూపాలు:**

1. వివక్ష నుంచి స్వాతంత్ర్యం, కుల, మత, లింగ, తెగ, ప్రాంతీయ వివక్షతకు గురికాకుండా ఉండటం.
2. బానిసత్వం నుంచి స్వాతంత్ర్యం, గౌరవ ప్రదమైన జీవన ప్రమాణాలను అనుభవించటం.
3. వ్యక్తిలోని బిడీకృతమైన శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునే స్వాతంత్ర్యం
4. భయం నుంచి స్వాతంత్ర్యం, ప్రాణానికి భద్రత, హింస, నిర్భందానికి గురికాకుండా ఉండటం
5. ఆధర్మం నుంచి స్వాతంత్ర్యం
6. ఆలోచన, వాక్ స్వాతంత్ర్యం, సంఘాలుగా ఏర్పడే స్వాతంత్ర్యం
7. గౌరవప్రదమైన పనిచేసుకునే స్వాతంత్ర్యం, పీడనాన్ని నిరోధించే హక్కు

మానవ హక్కులు, మానవాభ్యుదయం రెండిటిదీ విడదీయరాని బంధం, ఐక్యరాజ్యసమితి చార్టర్లో, మానవ హక్కుల ప్రకటనలో, ఇతర అంతర్జాతీయ చార్టర్లలో మానవ హెూదా (Dignity) ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత రాజ్యాంగం కూడా పీఠికలో మానవ హెూదాను ప్రాథమిక విలువగా పేర్కొన్నది. సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన ఐరాసలో రూపుదిద్దుకుంటున్న తరుణంలోనే (1948) మన రాజ్యాంగ రూపకల్పన కూడా ప్రారంభమయ్యింది. రాజ్యాంగంలో మూడో భాగంలో వివరించిన ప్రాథమిక హక్కులు, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చార్టర్లోని 2 నుంచి 21 వరకూ ప్రకరణలు అదేవిధంగా రాజ్యాంగంలో నాల్గో భాగంలో వివరించిన ఆదేశసూత్రాలు, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చార్టల్లోని 22 నుంచి 28 ప్రకరణలు ఒకే రకమైనవి. 1968లో ఐరాస ఆమోదించిన అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల ఒప్పందం, అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఒప్పందం మానవహక్కుల పరిధిని మరింత విస్తృతం చేశాయి.

మానవ హక్కుల భావనను రెండో ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన ఆలోచనగా భావిస్తున్నారు. వాస్తవానికి హక్కుల భావన అమెరికా స్వాతంత్ర్య ప్రకటన (1776) లో ఒక ముఖ్య నినాదం. మానవులంతా సమానులు. అన్యాక్రాంతం గురికావడానికి వీలులేని హక్కులను సృష్టికర్త ప్రసాదించాడు. ఫ్రెంచి విప్లవ ప్రకటన (1798) కూడా దాదాపు ఇదే అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. మానవులు స్వతంత్రులుగా జన్మించి స్వతంత్రంగా కొనసాగుతూ సమాన హక్కులతో ఉంటారు. దురదృష్టవశాత్తూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో పలు కారణాలతో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నది. అంతర్జాతీయంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడానికి ఐరాస మానవహక్కుల కమిషన్ను 1946లో ఏర్పాటు చేశారు. సాంఘీక, ఆర్థిక మండలిలో అంతర్భాగమైన ఈ కమిషన్లో 53 సభ్యదేశాలకు మూడేళ్ల పదవీ కాలానికి సభ్యత్వముండేది. ప్రతి ఏటా 1/3 వంతు మంది పదవీ విరమణ చేసేవారు. మానవ హక్కుల ప్రోత్సాహం, పరిరక్షణ కార్యకలాపాల నిర్వహణకు ఒక ఉప కమిషన్ పనిచేసేది. దాని స్థానంలో 2006లో మానవ హక్కుల కౌన్సిల్ ఏర్పాటయ్యింది.

**భారతదేశంలో మానవ హక్కులు:** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్లో 1960, 1970 దశాబ్దాలలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఎక్కువగా జరిగాయన్న విమర్శలు వచ్చాయి. సగటు పౌరునికి ప్రాణ రక్షణ, వాక్ స్వాతంత్ర్యం మొదలైనవి నానాటికీ కరవవుతున్నాయని పౌర సమాజం ఉద్యమించింది. రాజకీయ నాయకుల్లో, ప్రభుత్వోద్యోగుల్లో జవాబుదారీతనం సన్నగిల్లింది. దీంతో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో మానవ హక్కుల కమిషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూ 1993 జాతీయ మానవ హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని 2006లో సవరించారు.

**జాతీయ మానవ హక్కుల కమిషన్:**

ఇది బహుళసభ్య వ్యవస్థ, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షునిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తి (పదవిలో ఉన్న లేదా విరమణ చేసిన), హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (పదవిలోనున్న లేదా విరమణ చేసిన), మానవహక్కుల కార్యకలాపాల్లో చురుకుగా ఉన్న ఇద్దరు వ్యక్తుల్ని సభ్యులుగా నియమిస్తారు.

ప్రధానమంత్రి నేతృత్వంలో హెూం మంత్రి, లోక్సభ స్పీకర్, లోక్సభ, రాజ్యసభల్లోని ప్రతిపక్ష నాయకులు, రాజ్యసభ ఉపాధ్యక్షులు సభ్యులుగా ఉన్న కమిటీ సిఫార్సు మేరకు కమిషన్ సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు. పదవీకాలం ఐదు సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు వయసు వచ్చేంత వరకు (ఈ రెండింటిలో ఏది ముందు జరిగితే అది). అధ్యక్షుడి పదవీ కాలం ఐదేళ్లు. సభ్యులు రెండుసార్లు పదవిలో (పదేళ్లు) కొనసాగవచ్చు. అయితే 70 సంవత్సరాల వయోపరిమితి నిబంధన వర్తిస్తుంది. పూర్తికాల సభ్యులతో పాటు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, అల్ప సంఖ్యాక వర్గాల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షులు పదవీ రిత్యా దీనిలో సభ్యత్వాన్ని పొందుతారు. కమిషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి సెక్రటరీ జనరల్ హెూదాఉంటుంది. ఈ అధికారికి భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయి ఉంటుంది.



**విధులు**

1) కమిషన్ స్వయంగా లేదా బాధితుని పిర్యాదు మేరకు లేదా న్యాయస్థానం ఉత్తర్వు మేరకు మానవ హక్కుల ఉల్లంఘనలను విచారించడం
2) న్యాయస్థానం అనుమతి మేరకు మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం
3) ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలను, జైళ్ళను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం
4) మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను, శాసనసభలు రూపొందించిన చట్టాలను సమీక్షించి వాటిని ప్రభావవంతంగా అమలు చేయడానికి సూచనలివ్వడం
5) ఉగ్రవాద కార్యకలాపాల వల్ల మానవ హక్కులకు భంగం కలుగుతున్న పరిస్థితులను సమీక్షించి నివారణ చర్యలను సూచించడం
6) అంతర్జాతీయ ఒప్పందాలను అధ్యయనం చేసి అవి మానవ హక్కులకు ప్రతిబంధకాలుగా ఉంటే తగిన నివారణ చర్యలు సూచించడం
7) మానవ హక్కులకు సంబంధించిన అంశాల పై పరిశోధనలు జరపడం
8) సమాజంలో మానవ హక్కుల అక్షరాస్యతను ప్రోత్సహించి, ప్రజల్లో అవగాహన కల్పించడం
9) స్వచ్ఛంద సేవా సంస్థలను మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేసేటట్లు ప్రోత్సహించడం

**అధికారాలు:**

తన విధులను నిర్వహించడానికి కమిషన్ సివిల్ కోర్టుకున్న అధికారాలను కలిగి ఉంటుంది. సమన్ల జారీకి, సంబంధిత వ్యక్తులను విచారించడానికి అవసరమైన అధికార పత్రాలు, అఫిడవిట్లు, సాక్ష్యాధారాలను సేకరించడానికి, న్యాయస్థానం లేదా ప్రభుత్వ కార్యాలయం నుంచి అవసరమైన సమాచారం పొందడానికి, అధికార ప్రతులను విచారించి, పరిశీలించే అధికారాన్ని కలిగి ఉంది.

కమిషన్ తాను దర్యాప్తు చేస్తున్న కేసును, మేజిస్ట్రేట్కు పంపడానికి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు ఏదైనా కేసును బదిలీ చేయడానికి అధికారం ఉంటుంది. విచారణ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవచ్చు. ఆ సమయంలో సదరు ఉద్యోగులు కమిషన్ పరిధిలో పని చేస్తారు. తనకందిన ఫిర్యాదుల పై తగిన సమాచారం ఇవ్వాలని సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను కమిషన్ కోరవచ్చు. సకాలంలో ప్రభుత్వం నుంచి తగిన సమాచారం లభించకపోతే తానే స్వయంగా విచారణ నిర్వహించవచ్చు. విచారణ ముగిసిన తర్వాత, కమిషన్ దృష్టిలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ జరిగితే బాధితులకు లేదా వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారమివ్వాలని, కారకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయవచ్చు అంతేకాకుండా సుప్రీంకోర్టు లేదా హైకోర్టుల దృష్టికి తీసుకెళ్లి తగిన ఉత్తర్వులు (రిట్లు) జారీ చేయమని కోరవచ్చు.

సాయుధ బలగాలు మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డాయని ఫిర్యాదులు అందినప్పుడు తగిన వివరణ ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరే అధికారం కమిషన్కు ఉంది. ప్రభుత్వం తాను తీసుకున్న చర్యల వివరాలు కమిషన్కు తెలియజేయాలి. కమిషన్ వార్షిక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది. దాన్ని పార్లమెంట్లో ప్రవేశపెడుతారు.

మనిషి మనిషిగా మనుగడ సాగించేందుకు అనివార్యంగా అవసరమైన హక్కులను మానవ హక్కులు అంటారు. మానవునికి కావల్సిన నైతిక హక్కులు, చట్టపరమైన హక్కులే మానవ హక్కులు. మానవుడు గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన పౌర, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక హక్కుల సమాహరమే మానవ హక్కులు. ఆదిమ సమాజంలో మానవ హక్కులు అందరికి సమానంగా లభించేవి. క్రమంగా మానవ నాగరికతతో పాటు సామాజిక, ఆర్థిక అసమానతలు కూడా పెరుగుతూ వచ్చాయి. ఆదిపత్య వర్గాలు నిమ్న వర్గాలను శ్రమ దోపిడికి గురిచేస్తూ సామాజిక దోపిడికి గురిచేయడం వలన బలహీన వర్గాల మానవ హక్కులు ఉల్లంఘనకు గురైనాయి.

అంతర్జాతీయంగా ఇంగ్లాండ్ 1215లో మానవ హక్కులకు సంబంధించి చేసిన మాగ్నకార్టా వల్ల మొదటిసారిగా మానవ హక్కులు అనే భావన ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది. క్రమంగా 18వ శతాబ్దపు చివరి నాటికి మానవ హక్కుల దృక్పథం ప్రచారంలోకి వచ్చింది. 1776లో వర్జీనియా హక్కుల బిల్లు ద్వారా అమెరిక స్వాతంత్ర్య ప్రకటన, 1789 నాటి ఫ్రెంచ్ విప్లవం ఫలితంగా మానవ హక్కులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది.

ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన చేసింది ప్రపంచ దేశాలలోని ప్రజల యొక్క పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ గురించి ప్రచారం చేయడం జరిగింది. స్వాతంత్ర్యం, న్యాయం, శాంతికి మానవ హక్కులే పునాది. సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన చట్టం ముందు అందరు సమానమనే భావనకు ప్రాథమిక ఆదారం. అందరికి సమాన హక్కులుండాలని పేర్కొన్న ఈ ప్రకటన ఆధారంగా ప్రపంచంలోని అనేక దేశాలు తమ తమ స్థానిక పరిస్థితులకు తగినట్లుగా రాజ్యాంగ పరంగా ప్రజలకు మానవ హక్కులను కల్పించాయి. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కుల అంతర్జాతీయ ఒప్పందం 1976 నుండి అమలులోకి వచ్చింది. మన దేశంలో బ్రిటీష్ వలస పాలన కాలంలో మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో జరిగింది. సామాజిక, సాంస్కృతిక ఉద్యమాల ప్రభావం వల్ల మానవ హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగింది.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రూపకల్పన సమయంలో వ్యక్తి గౌరవ జీవనానికి, అధిక ప్రాముఖ్యత నివ్వడం జరిగింది. రాజ్యాంగంలో 21వ ప్రకరణ వ్యక్తి గౌరవ ప్రదంగా జీవించేందుకు హమినివ్వడం జరిగింది. సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన వాక్ స్వాతంత్ర్యం హక్కు, స్వేచ్ఛగా సంచరించడం, పని హక్కు, సమాన పనికి సమానవేతనం, విద్యాహక్కు, సామాజిక భద్రత కల్పించే హక్కులను మానవ హక్కులుగా గుర్తించింది. రాజ్యాంగంలోని 14–32 వరకు గల ప్రాథమిక హక్కులు వ్యక్తి గౌరవానికి దోహదపడతాయి.

ప్రపంచ వ్యాప్తంగా పాలస్తీనా, పాకిస్థాన్, మయన్మార్, వంటి దేశాలలో అదేవిధంగా అరబ్ దేశాలలో నియంతృత్వ పాలన వల్ల మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తరువాత అమెరికా అనేక దేశాల అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవడం, అంతర్జాతీయంగా అధిపత్యం కోసంజరుపుతున్న యుద్ధాల వల్ల కూడా మానవ హక్కుల ఉల్లంఘణ జరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా అమ్నెస్టి ఇంటర్నెషనల్ మానవ హక్కుల పరిరక్షణకు ప్రధానంగా కృషి చేస్తున్నది. అమ్నెస్టి ఇంటర్నెషనల్ స్ఫూర్తితో హ్యూమన్ రైట్స్ ఫోరమ్లు, పౌర హకుల సంఘాలు. స్వచ్ఛంధ సంస్థలు మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. మానవ హక్కుల పరిరక్షణలో ప్రసార మాధ్యమాల పాత్ర క్రియాశీలకంగా ఉన్నది. మానవ హక్కుల గురించి ప్రజల్ని చైతన్యపర్చిన సాధనాలలో చలన చిత్రాలకు కీలక పాత్ర ఉందని చెప్పవచ్చు.

మన దేశంలో కోర్టులు ప్రాథమిక హక్కులకు పూర్తి హామీ నివ్వడం హర్షించదగ్గ విషయం దీనికి తోడు 2005లో వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతాయుతంగా ఉండాల్సిన తీరును చట్టపరంగా చెప్పడం వలన ప్రభుత్వంలో జవాబుదారితనం పెరిగి పరోక్షంగా పేద, బలహీన వర్గాలకు సంబందించిన ప్రయోజనాలను కాపాడటం వల్ల మానవ హక్కులు పరిరక్షించబడుతున్నాయి. న్యాయ వ్యవస్థ క్రియాశీలత, ప్రజాచైతన్యం, చలనచిత్రాల ప్రభావం, మానవ హక్కుల పరిరక్షణకు దోహదపడుతున్నాయి.



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

## డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



రాంసార్ (Ramsar) అనేది ప్రధానంగా చిత్తడి నేలల (Wetlands) పరిరక్షణకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాన్ని సూచిస్తుంది. అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలలను రక్షించడానికి, వాటి వనరులను సుస్థిరంగా వినియోగించడానికి కుదుర్చుకున్న అంతర్-ప్రభుత్వ పర్యావరణ ఒప్పందం ఇది.

- 1971 ఫిబ్రవరి 2న ఇరాన్‌లోని రాంసార్ అనే నగరంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది 1975 నుండి అమల్లోకి వచ్చింది.
- ఫిబ్రవరి 2 వ తేదీని ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం గా జరుపుకుంటారు.
- డిసెంబర్ 2025 నాటికి భారతదేశంలో మొత్తం 96 రాంసార్ సైట్లు ఉన్నాయి.
- 2025 డిసెంబర్ లో రాజస్థాన్‌లోని సిలిసెర్ సరస్సు (95వది) మరియు ఛత్తీస్‌గఢ్‌లోని కోప్రా రిజర్వాయర్ (96వది), వీటితో భారతదేశంలో మొత్తం రాంసార్ సైట్ల సంఖ్య 96కు చేరింది.
- తెలుగు రాష్ట్రాలలో కొల్లేరు సరస్సు (కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల సరిహద్దు) ఒకే ఒక్క గుర్తింపు పొందిన రాంసార్ సైట్‌గా ఉంది.
- భారతదేశంలో తమిళనాడు రాష్ట్రం అత్యధికంగా 20 రాంసార్ సైట్లను కలిగి ఉంది.

**1. 2025 సంవత్సరానికి భారతదేశంలో మొత్తం రమ్‌సర్ సైట్ల సంఖ్య ఎంత?**
1. 5  2. 6
3. 10  4. 11

**2. 2025 సంవత్సరంలో డిసెంబరున రమ్‌సర్ సైట్‌లో చేరిన రాజస్థాన్‌లో సిలిసేర్ అనేది ఏమిటి?**



1. ఉప్పునీటి సరస్సు
2. మంచినీటి సరస్సు  3. కృత్రిమ సరస్సు
4. జ్వాలా బిలా సరస్సు

**3. కోప్రా జలాశయం ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. రాజస్థాన్  2. ఛత్తీస్‌ఘడ్
3. బీహార్  4. ఒడిస్సా

**4. భారతదేశంలో పండ్ల ఉత్పత్తిలో 2024-25 సం.నికి క్రింది ఉన్న రాష్ట్రాలను వరుసక్రమంలో గుర్తించండి?**
1. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
2. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర
3. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్
4. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్

**5. 2024-25 సం.నికి భారతదేశంలో చేపల ఉత్పత్తికి సంబంధించి ఉన్న రాష్ట్రాలను వరుసక్రమంలో గుర్తించండి?**
1. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్
2. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్
3. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్
4. పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్

**6. ఇటీవల కాలంలో భారతదేశంలో 3వ చిరుతలకు ఆవాస కేంద్రంగా మార్చబోతున్నామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు.**
1. కునో చిరుత ఆవాసకేంద్రం
2. గాంధీనగర్ చిరుత ఆవాసకేంద్రం
3. వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వు
4. కన్హా నేషనల్ పార్క్

**7. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వుసాగర్ జిల్లాలో ఉన్నది.
కారణం (ఆర్) : ఈ టైగర్ రిజర్వ్ నౌరాదేహి అభయారణ్యంలో భాగం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు మరియు (ఆర్) సరైనది
4. (ఎ) సరైనది కాని (ఆర్) తప్పు.

**8. ఐబిసిఎను విస్తరించుము.**
1. ఇంటర్నేషనల్ బిగ్ కాట్ ఏజెన్సీ
2. ఇంటర్నేషనల్ బోర్డ్ కాట్ ఎలియన్స్
3. ఇంటర్నేషనల్ బిగ్ కాట్ ఎలియన్స్
4. ఇంటర్నేషనల్ బిగ్ కాట్ ఎలియన్స్

**9. భారతదేశంలో ప్రస్తుతం (2025 డిసెంబరు నాటికి) దాదాపు చిరుతల సంఖ్య ఎంత?**
1. 30  2. 32
3. 40  4. 38

**10. భారతదేశంలో ప్రస్తుతం (2025 డిసెంబరు) నాటికి రామ్‌సర్ సైట్ల సంఖ్య ఎంత?**
1. 92  2. 94
3. 96  4. 98

**జవాబులు :** 1)4, 2)3, 3)2, 4)1, 5)2, 6)3, 7)1, 8)4, 9)2, 10)3



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ:9849972622

## APPSC, TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. భారతదేశం మరియు ఒమన్ దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) పేరు ఏమిటి?**
A) CEPA (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం)
B) SAFTA
C) BRICS ట్రేడ్
D) ఇండో-ఒమన్ పాక్ట్
సమాధానం: A) CEPA

**2. ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్ ప్రధాః మోదీకి అందించిన అత్యుకశీత పౌర పురస్కారం ఏది?**
A) ఆర్డర్ ఆఫ్ జాయెద్
B) ఆర్డర్ ఆఫ్ ఒమన్
C) గ్రాండ్ కాలర్
D) పద్మ విభూషణ్
సమాధానం: B) ఆర్డర్ ఆఫ్ ఒమన్

**3. ఇటీవల ప్రధాని మోదీ ఏ మూడు దేశాల పర్యటనను ముగించుకు స్వదేశానికి తిరిగొచ్చారు?**
A) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్, కతార్
B) ఈజిప్ట్, ఇథియోపియా, ఒమన్
C) జోర్డాన్, ఇథియోపియా, ఒమన్
D) ఇజ్రాయెల్, జోర్డాన్, ఒమన్
సమాధానం: C) జోర్డాన్, ఇథియోపియా, ఒమన్

**4. భారత్-ఒమన్ ఒప్పందం ప్రకారం ఎంత శాతానికి పైగా వస్తువులపై సుంకాలు రద్దు కానున్నాయి?**
A) 80%  B) 90%
C) 98%  D) 100%
సమాధానం: C) 98%

**5. భారత మరియు జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఎన్ని సంవత్సరాలు పూర్తవుతున్నాయి?**
A) 50 ఏళ్ళు  B) 60 ఏళ్ళు
C) 75 ఏళ్ళు  D) 100 ఏళ్ళు
సమాధానం: C) 75 ఏళ్ళు

**6. సౌదీ అరేబియా ఇటీవల సుమారు ఎంతమంది పాకిస్థానీ భిక్షాగాళ్లను వెనక్కి పంపించివేసింది?**
A) 10 వేలు  B) 25 వేలు
C) 56 వేలు  D) 66 వేలు
సమాధానం: C) 56 వేలు

**7. రష్యా ఏ పక్షులను బయో-డ్రోన్లుగా మారుస్తోంది?**
A) డేగలు  B) పావురాలు
C) కాకులు  D) చిలుకలు
సమాధానం: B) పావురాలు

**8. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఏ రోజున నిర్వహిస్తారు?**
A) డిసెంబర్ 10  B) డిసెంబర్ 15
C) డిసెంబర్ 18  D) డిసెంబర్ 20
సమాధానం: C) డిసెంబర్ 18

**9. లోక్‌సభలో ఇటీవల ఆమోదం పొందిన శాంతి బిల్లు ఏ రంగానికి సంబంధించింది?**
A) వ్యవసాయ రంగం
B) విదేశీ రంగం
C) అణు ఇంధన రంగం (ప్రైవేట్ భాగస్వామ్యం)
D) రక్షణ రంగం
సమాధానం: C) అణు ఇంధన రంగం

**10. నూతన సమాచార ప్రధాన కమిషనర్ (CIC)ఎవరు ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు?**
A) రవి రంజన్
B) రాజ్ కుమార్ గోయల్
C) వినయ్ కుమార్
D) అరుణ్ కుమార్
సమాధానం:: B) రాజ్ కుమార్ గోయల్

**11. SBI నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం ఎవరిని నియమించింది?**
A) రాజ్ కుమార్ గోయల్
B) రవి రంజన్
C) అజయ్ కుమార్
D) దినేష్ ఖారా
సమాధానం: B) రవి రంజన్

**12. గ్లోబల్ AI వైబ్రేన్సీ టూల్ నివేదిక ప్రకారం, AI సాంకేతికతలో భారత్ ప్రపంచంలో ఏ స్థానంలో ఉంది?**
A) 1వ స్థానం  B) 2వ స్థానం
C) 3వ స్థానం  D) 5వ స్థానం
సమాధానం: C) 3వ స్థానం

**13. ప్రముఖ శిల్పి రామ్ వాంజీ సుతార్ రూపొందించిన ప్రపంచంలోనే అతంత ఎత్తైన విగ్రహం ఏది?**
A) స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ
B) స్టాచ్యూ ఆఫ్ యూనిటీ
C) స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ




D) స్టాచ్యూ ఆఫ్ బిలీఫ్
సమాధానం: B) స్టాచ్యూ ఆఫ్ యూనిటీ

**14. రామ్ సుతార్ ఇటీవల ఎన్నవ ఏట మరణించారు?**
A) 90 ఏళ్ళు  B) 95 ఏళ్ళు
C) 100 ఏళ్ళు  D) 105 ఏళ్ళు
సమాధానం: C) 100 ఏళ్ళు

**15. నూతన ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్-2025 ప్రకారం స్థానికులకు ఎంత శాతం పోస్టులు కేటాయించారు?**
A) 80%  B) 90%
C) 95%  D) 100%
సమాధానం: C) 95%

**16. ఇందిరాగాంధీ శాంతి బహుమతి 2024ను ఇటీవల పొందిన మిచెల్లి బాచెలెట్ ఎవరు ?**
A) చిలీ అధ్యక్షురాలు
B) చిలీ మాజీ అధ్యక్షురాలు
C) అమెరికా మాజీ అధ్యక్షురాలు
D) సింగపూర్ మాజీ అధ్యక్షురాలు
సమాధానం: B) చిలీ మాజీ అధ్యక్షురాలు

**17. ఏపీలో కొత్తగా ఎన్ని జిల్లాల ప్రాతిపదికన గెజిట్ విడుదలయింది?**
A) 13 జిల్లాలు  B) 25 జిల్లాలు
C) 26 జిల్లాలు  D) 30 జిల్లాలు
సమాధానం: C) 26 జిల్లాలు

**18. ఏపీ ఉద్యానవన శాఖ లెక్కల ప్రకారం అరటి పండ్ల ఉత్పత్తి ఎంత శాతం పెరిగింది?**
A) 50%  B) 100%
C) 151%  D) 175%
సమాధానం: C) 151%

**19. ఏపీలో చేపల ఉత్పత్తిలో నమోదైన వృద్ధి శాతం ఎంత?**
A) 10%  B) 17%
C) 27%  D) 37%
సమాధానం: B) 17%

**20. ఏపీలో గుడ్ల ఉత్పత్తి ఎన్ని లక్షల టన్నులకు చేరుకుంది?**
A) 60 లక్షల టన్నులు
B) 64 లక్షల టన్నులు  C) 67 లక్షల టన్నులు
D) 70 లక్షల టన్నులు
సమాధానం: C) 67 లక్షల టన్నులు

**21. ఇస్రో (ISRO) మరియు అమెరికా సంయుక్తంగా ప్రయోగిస్తున్న భారీ ఉపగ్రహం పేరు ఏమిటి?**
A) గగన్‌యాన్  B) సార్
C) బుబ్బుల్-6  D) కార్టోశాట్
సమాధానం:
C) బుబ్బుల్-6



N.Jagadeesh
Content Writer
V. J. Study Circle

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం


**డిసెంబరు 15 - డిసెంబరు 21**

- జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ దేశ యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా-2 స్వయంగా కారు నడుపుతూ మోదీని మ్యూజియానికి తీసుకెళ్ళారు.
- జాతీయ, ప్రజా భద్రతను సాకుగా చూపుతూ ఏడు దేశాలపై నిషేధం, మరో 15 దేశాలపై ప్రవేశ ఆంక్షలను అమెరిక (ట్రావెల్ బ్యాన్) విధించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. తాజా నిర్ణయంతో అమెరికాలో ప్రవేశానికి నిషేధం ఉన్న దేశాల సంఖ్య 39కి పెరిగింది.
- టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ 60,000 కోట్ల డాలర్లకు (రూ.54 లక్షల కోట్లు) మించిన ఆస్తితో ప్రపంచంలోనే ఏకైక అత్యంత సంపన్నుడిగా చరిత్ర సృష్టించారు. 25,330 కోట్ల డాలర్ల నికర ఆస్తితో ఫోర్బ్స్ జాబితాలో గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ రెండవ స్థానంలో ఉన్నారు.
- ఆస్ట్రేలియాలో యూదుల హనుక్కా ఉత్సవంపై ఉగ్ర దాడి జరిగింది.
- బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఢాకా లోని భారత వీసా కేంద్రాన్ని మూసివేశారు.
- రాయల్ మెల్బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ఎంఐటీ) విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సిమెంట్‌కు ప్రత్యామ్నాయంగా సరికొత్త మెటీరియల్‌ను కార్డ్‌బోర్డ్-కన్‌ఫైన్డ్ రామ్మ్‌డ్ ఎర్త్ (సీసీఆర్‌ఈ) అభివృద్ధి చేశారు. మట్టి, నీరు, రీసైకిల్డ్ కార్డ్‌బోర్డ్‌లను ఉపయోగించి దీనిని తయారు చేశారు. సిమెంట్ అవసరం లేకుండానే ఈ పదార్థంతో భవనాలు, వంతెనలు వంటివాటిని నిర్మించవచ్చు.
- తోషఖానా-2, అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీకి 17 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు నిచ్చింది
- సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలపై అమెరిక వైమానిక దాడలు చేసింది.
- బిచ్చగాళ్లుగా మారిన సుమారు 24 వేల మంది పాకిస్థానీలను ఈ ఏడాది సౌదీ అరేబియా డిపోర్ట్ చేసింది.
- అంతర్జాతీయ సంస్థ స్టార్‌బక్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఆనంద్ వరదరాజన్ నియమితులయ్యారు.

## రాష్ట్రీయం

**డిసెంబరు 15 - డిసెంబరు 21**

- ఏపీ ప్రభుత్వం ముస్తాబు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లల్లో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా విద్యార్థులందరికీ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమాన్ని తొలుత పార్వతీపురం మన్యం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టారు
- రాష్ట్ర ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
- 2024-25లో 1.93 కోట్ల టన్నుల పండ్ల ఉత్పత్తితో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచింది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేశారు.
- బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పోలవరం - బనకచర్ల ( పోలవరం - నల్లమల సాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.
- చెన్నై వేదికగా జరుగుతున్న ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ స్విమ్మర్ వ్రితి అగర్వాల్ పసిడి పతకం సాధించింది.







## జాతీయం

**డిసెంబరు 15 - డిసెంబరు 21**

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జోర్డాన్‌ను సందర్శించారు. ఆ పర్యటన ముగించుకొని ఇథియోపియా వెళ్లారు. 15 ఏళ్ల తర్వాత తొలిసారి ఇథియోపియాను సందర్శించిన భారత ప్రధానిగా నిలిచారు.
- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించారు.
- అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి గుజరాత్‌లోని జామ్‌నగర్‌ను సందర్శించారు. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ స్థాపించిన వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, పరిరక్షణ కేంద్రం అయిన వంతారా ను సందర్శించారు.
- గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వీబీ-జీ రామ్ జీ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై విపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు.
- రాజ్‌కుమార్ గోయల్ భారత ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా ప్రమాణ స్వీకారం చేశారు.
- ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఐఎంఏ) నుంచి తొలి మహిళా అధికారిగా సాయ్ జాదవ్ (23) రికార్డ్ సృష్టించారు.
- అస్సాం రాజధాని గువాహటిలోని లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.



- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను నియమించారు.
- కేరళలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ దశలోనే 24 లక్షలకు పైగా ఓటర్ల ఆచూకీ తెలియరాలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు.
- దుబాయ్ వేదికగా జరిగిన రోల్ బాల్ వరల్డ్‌కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు టైటిల్ సాధించాయి.
- ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును భారత మహిళల జట్టు ఓపెనర్ షెఫాలీ వర్మ దక్కించుకుంది.
- స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత జట్టు టైటిల్ కైవసం చేసుకుంది.
- జాతీయ సీనియర్ కాంపౌండ్ ఆర్చరీ చాంపియన్ షిప్‌లో అదితి గోపీచంద్, ఓజాస్ ప్రవీణ్ విజేతలుగా నిలిచారు.
- నాన్ బ్యాంకింగ్ సేవల సంస్థ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ చైర్మన్‌గా రిజర్వుబ్యాంక్ మాజీ డిప్యూటీ గవర్నర్ బీపీ కనుంగో నియమితులయ్యారు.
- భారత శిల్ప కళా రంగానికే వన్నెతెచ్చిన దిగ్గజ శిల్పి, పద్మభూషణ్ రామ్ వంజీ సుతార్ (100) కన్నుమూశారు.
- సుక్మా జిల్లా లోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతాబలగాలు ధ్వంసం చేశారు.
- మనదేశంలో ఏఐ, చాట్ జీపీటీ టెక్నాలజీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వాడటం అత్యంత ప్రమాదకరమని కేంద్రం పేర్కొన్నది. దేశానికి సంబంధించిన రహస్య సమాచారమంతా బయటకు వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేసింది.
- ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025('వీబీ-జీ రామ్ జీ') కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




### విద్య, ఉద్యోగాల్లో స్థానికులకు 95శాతం

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం కొత్త రాష్ట్రపతి ఉత్తర్వు (ప్రెసిడెన్షియల్‌ఆర్డర్)ను విడుదల చేసింది. ప్రభుత్వ నియామకాలు, పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాల్లో స్థానికతను నిర్ణయించడానికి ఇది తోడ్పడుతుంది. 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు, మరో 5 శాతాన్ని ఓపెన్ కోటాగా ఉంచుతూ కేంద్ర హోం శాఖ 'ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్-2025' పేరిట గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో ఏపీలో 4 జోన్లు ఉండగా ఇప్పుడు జిల్లాల సంఖ్య పెరగడంతో 6 జోన్లు చేశారు. వీటిని తిరిగి 2 మల్టీజోన్లుగా విభజించారు. గతంలో రాష్ట్ర కేడర్ పోస్టులుగా ఉన్న సీటీవో, డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ పోస్టులను మల్టీజోనల్ పోస్టులుగా మార్చారు. దీని వల్ల స్థానికులకు అవకాశాలు మెరుగుపడతాయి.

గతంలో జిల్లా పోస్టులకు స్థానిక, ఓపెన్ కోటా నిష్పత్తి 85:15, జోనల్ పోస్టులకు 70:30, మల్టీ జోనల్ 60:40గా ఉండేది. ఇప్పుడు ఆ మూడు రకాల పోస్టులకు లోకల్, ఓపెన్ కోటాను 95:5గా చేశారు.

గతంలో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎక్కడ చదివితే ఆ ప్రాంతంలో స్థానికులుగా నిర్ణయించేవారు. ఇప్పుడు ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కువ కాలం ఎక్కడ చదివితే ఆ ప్రాంతానికే స్థానికులుగా ఉంటారు.

జూనియర్ అసిస్టెంట్ అంతకంటే దిగువ పోస్టులకు జిల్లా యూనిట్‌గా రిక్రూట్‌మెంట్, బదిలీలు జరుగుతాయి. జూనియర్ అసిస్టెంట్ కంటే పై క్యాడర్ నుంచి ఫస్ట్ లెవల్ గెజిటెడ్ అధికారి వరకు జోన్ యూనిట్‌గా భర్తీ, బదిలీలు ఉంటాయి. ఆపై పోస్టులకు మల్టీజోన్ ప్రాతిపదికన




జరుగుతాయి. 26 జిల్లాలను 6 జోన్లుగా నిర్ణయించారు. వాటిని రెండు మల్టీజోన్లుగా ప్రకటించారు. ఏడేళ్ల ఒకేచోట చదివిన ప్రాంతాన్ని స్థానికతగా పరిగణించాలని పేర్కొన్నారు.

మల్టీజోన్-1లో జోన్-1,2,3 మల్టీజోన్-2లో జోన్-4,5,6 ఉన్నాయి.

- జోన్-1: శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు.
- జోన్-2: అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ.
- జోన్-3: పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా
- జోన్-4: గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం
- జోన్-5: తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప
- జోన్-6: కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి

వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 డీ(3)కు లోబడి ఉండాలి.

**ఏపీలో జనవరి 2026లో జాబ్ కేలండర్ విడుదల... వివరాలు త్వరలో.....**

### అగ్నివీరుల రిజర్వేషన్ కోటా 50 శాతానికి పెంపు

సరిహద్దు భద్రతా దళం నియామకాల్లో అగ్నివీరులకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. బీఎస్ఎఫ్ కానిస్టేబుళ్ల నియామకాల్లో ఇప్పటివరకు 10 శాతంగా అగ్నివీరుల రిజర్వేషన్ కోటాను 50 శాతానికి పెంచారు. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి 2022 జూన్లో కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అగ్నివీరులుగా వారి నాలుగేళ్ల సర్వీస్ ముగిసిన అనంతరం రిజర్వేషన్ ద్వారా కేంద్ర పారామిలిటరీ బలగాల్లో వారిని నియమిస్తున్నారు. అగ్నివీరులకు 50 శాతం రిజర్వేషన్ కోటాను కేవలం బీఎస్ఎఫ్ నియామకాల్లో మాత్రమే అమలు చేస్తున్నారు.

### యూజీసీ నెట్ పరీక్షల షెడ్యూల్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్ 2025 (యూజీసీ- నెట్)కు సంబంధించిన రాత పరీక్షల తేదీలను ప్రకటించింది. యూజీసీ నెట్ డిసెంబర్ 2025 పరీక్షలు డిసెంబర్ 31 నుంచి జనవరి 7 వరకు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. మొత్తం 85 సబ్జెక్టులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు పరీక్షకు 10 రోజుల ముందు విడుదల చేస్తారు. అడ్మిట్ కార్డులను పరీక్షకు 4 రోజుల ముందు అధికారిక వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచుతారు. అభ్యర్థులు తమ వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

### ఏపీ ప్రవేశ పరీక్షల తేదీలు

ఏపీలో 2026లో నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షల తేదీల వివరాలు ప్రకటించారు.

| ప్రవేశ పరీక్ష | పరీక్షల తేదీలు |
|---|---|
| ఈఏపీసెట్ (ఇంజినీరింగ్) | మే 12, 13, 14, 15, 18 |
| ఈఏపీసెట్ (వ్యవసాయ, ఫార్మసీ) | మే 19, 20 |
| ఏపీ ఈసెట్ | ఏప్రిల్ 23 |
| ఏపీఐసెట్ | ఏప్రిల్ 28 |
| ఏపీ పీజీఈసెట్ | ఏప్రిల్ 29, 30, మే2, 6 |
| లాసెట్ | మే 4 |
| ఎడ్‌సెట్ | మే 4 |
| పీజీసెట్ | మే 5, 8, 9, 10, 11 |